క్లుప్తంగా

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం



ఆర్మూర్‌టౌన్: పీఎం మోదీ ప్రభుత్వంతో దేశంలో అభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ అన్నారు. ఆర్మూర్‌లోని 30వ వార్డు ముదిరాజ్ గల్లీలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంలో అన్ని సాధ్యమవుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారని, రాబోయే కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. యువత ముందుకు వచ్చి బీజేపీ సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమన్నారు. బీజేపీ, మోదీ అభిమానులు 88000 02024కు మిస్‌కాల్ ఇచ్చి ఇంటింటికి తిరుగుతూ. సభ్యత్వాన్ని నమోదు చేయించా రు. నాయకులు సైదు ఎంజే రమేష్, బోండ్లగంగారెడ్డి, అర్జున, సతీష్, మహిపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజినీర్స్ డే



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైష్ణవి టవర్స్‌లోని ఇంజినీర్ పడాల్ గణేష్‌ను క్లబ్ సభ్యులు సత్కారించారు. లయన్స్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, సభ్యులు రఫి గౌహర్, అంబల్ల తిరుపతి, ద్యాగ ఉదయ్, బైరి శ్రీధర్, రాక్షి రమేష్ , విజయసారథి, పోల మధుకర్, కోలా వెంకటేష్ పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే



బోధన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదేనని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని ఎస్‌బీ డిగ్రీ కళాశాలలో ఆదివారం డివిజన్ స్థాయి తెలంగాణ పోరాట వారోత్సవ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజావ్యతిరేక ప్రభుత్వ విధానాలపై, తమ హక్కుల కోసం పోరాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. అంతకుముందు ఏచూరి సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. నాయకులు శంకర్‌గౌడ్, యేశాల గంగాధర్, జంగం గంగాధర్, నన్నేసాబ్, దాసు, గోపి, పత్రి ఎల్లయ్య, షేక్ నజీర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సిర్పలింగం తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి



రుద్రూర్: కోటగిరి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు ఘన నివాళులు అర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. కమ్యూనిస్టుల ప్రాణ త్యాగాల ఫలితంగానే అప్పటి హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైందని అన్నారు. ఈనెల 11 నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ 76వ వారోత్సవ సభలు నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు విఠల్‌గౌడ్, నల్లగంగాధర్, బర్ల సునీల్ కుమార్, బుదాల రాములు, శరత్, గొడుగు హన్మాండ్లు, సంజీవ్, నాగేష్, సాయిలు పాల్గొన్నారు

మైనారిటీ కళాశాల పరిశీలన



రుద్రూర్: కోటగిరిలోని మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలను ఆదివారం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. కళాశాల గదులను, పరిసరాల శుభ్రతను పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థుల ప్రగతి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ ముబీన్ తదితరులు ఉన్నారు.

ఘనంగా గణేశుడి నిమజ్జనం



బోధన్‌లో శోభాయాత్ర రథానికి పూజలు నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో..



నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు..



రెంజర్లలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



దండిగుట్టలో కోలాటం ఆడుతున్న మహిళలు



కిసాన్‌నగర్‌లో భజన చేస్తున్న భక్తులు



ఆర్మూర్‌లోని గూండ్ల చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు



గూండ్ల చెరువులో నిమజ్జనం చేస్తున్న ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య



రుద్రూర్ చెరువులో..

- శోభాయాత్రలో ఆకట్టుకున్న నృత్యాలు, కోలాటాలు, భజనలు
- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



జానకంపేటలో..



కోటగిరిలో గణేశుడి శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న చిన్నారులు



బాల్కొండ మండలంలో..



కమ్మర్‌పల్లిలో..



హుస్నాబాద్ కాలనీలో..



నవీపేటలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ఆదివారం గణేశుడి విగ్రహాల నిమజ్జనం ఘనంగా కొనసాగింది. అన్ని మండలాలు, గ్రామాల్లోని ప్రత్యేక మండపాల్లో గణనాథులకు నవరాత్రులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనేపథ్యంలో పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలకు నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఏర్పాటు చేసి, శోభాయాత్ర నిర్వహించారు. ఊరేగింపులో భక్తుల నృత్యాలు, కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక చెరువుల్లో వినాయకులను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఆర్మూర్‌లో వినాయక నిమజ్జనాల సందర్భంగా గూండ్ల చెరువు వద్ద ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, శ్రీనివాస్, వైస్‌చైర్మన్ మున్ను పరిశీలించారు. బోధన్ శివారులోని నిమజ్జన ప్రాంతం పసుపు వాగు వద్ద ఏర్పాట్లను సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. అలాగే పలు గ్రామాల్లో గణేశ్ మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. రుద్రూర్‌లోని సార్వజనిక్ గణేశ్ మండలి 74వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి 74రకాల నైవేద్యాలు సమర్పించారు. నవయుగ గణేశ్ మండలి ఆధ్వర్యంలో 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. దుబాయ్, బహ్రెయిన్‌లో సైతం జిల్లావాసులు గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఆర్మూర్ గూండ్ల చెరువు వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ లైట్లు లేకపోవడంతో చీకట్లోనే భక్తులు నిమజ్జనం చేశారు. బోధన్‌లోని రాకాసీపేటలోగల భీమునిగుట్ట వద్ద గణేష్ శోభయాత్ర రథానికి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, పట్టణ ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్కర్‌నగర్ కాలనీలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు శోభాయాత్రకు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గణేష్ నిమజ్జనం కోసం పట్టణ శివారులోని ఏర్పాటు చేసి నిమజ్జనం ఘట్‌ను సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ, తహసీల్దార్ విఠల్, ప్రజాప్రతినిధులు, పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.





రుద్రూర్‌లో గణేశుడికి 108 రకాల నైవేద్యాలు సమర్పించిన భక్తులు.. సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో 74 రకాల నైవేద్యాలు



రుద్రూర్‌లో హోమం నిర్వహిస్తున్న భక్తులు



ఆర్మూర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



బహ్రెయిన్‌లో..



బోధన్‌లో..



దుబాయ్‌లో అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు



సాలూరలో..



నవీపేటలో..



బోధన్ శివారులోని పసుపు వాగు వద్ద అధికారులు..



క్రేన్‌తో గణేషుడిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం



ఆర్మూర్‌లో చీకట్లోనే నిమజ్జనం చేస్తున్న భక్తులు



నవీపేట మండల కేంద్రంలో..



హనుమాన్ టేకిడీ కాలనీలో..

సంక్షిప్తం

జాడిజమాల్‌పూర్‌లో కంటి వైద్య శిబిరం




బోధన్: సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్ జీపీ కార్యాలయంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, అయ్యప్ప సేవా శాఖల ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు రోగులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్లబ్ ప్రతినిధులు కుమ్మరి పోశెట్టి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

విగ్రహదాతకు సన్మానం



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలో ఆదివారం వికాస్‌వన్ యూత్ గణేశ్ మండపం వద్ద వినాయక విగ్రహదాత, ఫిలిం డైరెక్టర్ తుమ్మల రమేశ్‌ను యూత్ సభ్యులు సన్మానించారు. అంతకుముందు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు ‘విజయస్ఫూర్తి’



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లో ఆదివారం ఆర్మూర్ మండల ప్రయివేటు స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సెస్సీ విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్టేట్ రిసోర్స్ పర్సన్, పాఠ్యపుస్తక రచయిత చక్రవర్తుల శ్రీనివాస్, శశికలాదర్, గౌస్ పాషా ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పాఠ్యాంశాలను విశ్లేషణాత్మకంగా తెలియజేశారు. మండల అధ్యక్షుడు భరత్‌చంద్ర మల్లయ్య, కార్యదర్శి విద్య ప్రవీణ్, కన్వీనర్ శ్రీ భాషిత సుందర్, కాంతి గంగా రెడ్డి, మానస గణేష్, నలంద ప్రసాద్, కోశాధికారి స్కాలర్స్ వేణు, జెంటిల్ కిడ్స్ ప్రకాష్ పాల్గొన్నారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్ట పై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యు లు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు కమిటి సభ్యులు పేర్కొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఆదివారం పిచ్చిమొక్కలను కాలనీ అభివృద్ధి కమిటి సభ్యులు తొలగించారు. పరిసరాలను శుభ్రం చేశారు. అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్, కొక్కెర భూమన్న, ఎల్‌టీ కుమార్, కొంతం రాజు, సాయన్న, రవి, పతంజలి, జయరాజ్, ఖదీర్, ముత్తెన్న పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం



ఆర్మూర్‌టౌన్: హైదరాబాద్‌లోని శుభం సెలబ్రేషన్ హాల్‌లో శనివారం ఆల్ ఇండియా ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్-డిజిటల్ శాటిలైట్ స్కూల్ ఆధ్వర్యంలో బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డులను అందజేశారు. ఆర్మూర్‌కు చెందిన విద్య గోపికృష్ణకు అసోసియేషన్ సభ్యులు అవార్డును ప్రదానం చేశారు. శీజు అగస్త్యున్, యాదగిరి శేఖర్‌రావు, జయసింహ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



వర్ని: మండల కేంద్రంలోని వడ్డేపల్లి హైస్కూల్‌లో ఆదివారం 2001- 2002 ఎస్సెస్సీ బాయ్స్ విద్యార్థులు తోటి సహోదరుల కుటుంబాలకు రూ. 60వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. బానోత్ రమేష్, మైశం శ్రీను, వడ్ల భాస్కర్, దండ్ల రాజు, గైని గోపి, శ్రీను, గణేష్ ,సాదక్, రవీందర్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన కీర్తన గతంలో తన ఫోన్‌ను పోగొట్టుకుంది. ఈమేరకు ఆమె బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు ఫోన్‌ను రికవరీ చేసి ఆదివారం బాధితురాలికి అప్పగించారు. ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభం



వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో గల సంతమల్లన్న గుట్టపై ఆదివారం మల్లన్న దీక్ష స్వాములు అన్నదానం ప్రారంభించారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో గ్రామస్తులు నెలరోజుల పాటు సంతమల్లన్న దీక్ష పాటిస్తారు. ప్రతి ఆదివారం సంతమల్లన్న స్వామిని దర్శించుకోడానికి వచ్చే భక్తులకు అన్నదానం చేయాలని నిర్ణయించి ప్రారంభించారు.

అయ్యప్ప ఆలయంలో ఓనం వేడుకలు

నవీపేట: నవీపేట శివారులోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఓనం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాన్ని అందంగా అలంకరించి, పూజలు చేశారు. వివిధ గ్రామాల భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

హైదరాబాద్ తరలిన నాయకులు

మాక్లూర్: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ హైదరాబాద్‌లో ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. నాయకులు వెంకటేశ్వర్‌రావు, పీర్ సింగ్‌నాయక్, జైల్‌సింగ్, రాజు, రెడ్డి, పెద్దులు ఉన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

డొంకేశ్వర్(ఆర్మూర్): తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్‌ను డొంకేశ్వర్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు భోజారెడ్డి, దేగాం గంగారెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, తదితరులున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	ఉత్సవం (తెలుగు) - 12.30, 6.30, భలే ఉన్నాడే (తెలుగు) - 3.30, 9.30
స్క్రీన్-2 -	ఎఆర్‌ఎం (3డీ తెలుగు)-12.50 7.05, 35 : చిన్నకథ కాదు (తెలుగు) - 4.00 10.15
స్క్రీన్-3 -	మత్తు వదలరా-2(తెలుగు)-12.15 3.15 6.15 9.15
స్క్రీన్-4 -	సరిపోదా శనివారం- 12.30, 6.40, 10.15, కళింగ(తెలుగు)-4.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాపషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	35 చిన్నకథ(తెలుగు)-10.10 సరిపోదా శనివారం(తెలుగు)- 12.55, 7.15,10.25
స్క్రీన్-2	గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10,10.35 35: చిన్నకథ(తెలుగు)-1.30,4.20
స్క్రీన్-3	గ్రేటెస్ట్(తెలుగు)-12.40 4.10 35 చిన్నకథ(తెలుగు)- 7.40 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	35-చిన్నకథ(తెలుగు)-12.30 సరిపోతు శనివారం -3.35,10.30 స్త్రీ-2(హిందీ)-7.10
స్క్రీన్-2	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)- 10.30,2.15,6.00,9.45
స్క్రీన్-3	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15 35-చిన్నకథ -4.00,7.05,10.10
స్క్రీన్ -4	స్త్రీ-2(హిందీ)-1.10 ,4.25,10.15 స్పీడ్-220(తెలుగు)-7.40
లలితామహాల్	సరిపోదా శనివారం(తెలుగు)
దేవి	ది గోట్(తెలుగు)
నటరాజ్	గబ్బర్‌సింగ్(తెలుగు)
విజయ్	చిన్నకథ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	68,635		

- నిజామాబాద్ బిజినెస్